గిరిజనుల సంక్షేమానికి కృషి చేయాలి

కందుకూరు, మార్చి 4: గిరిజనుల సంక్షేమానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కోరారు. మండల పరిధిలోని దావూద్‌గూడ తండాలో జరిగిన సీతన్ సౌత్ వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గిరిజనుల సమస్యల పరిస్కారానికి కృషి చేస్తానని చెప్పారు. గిరిజనులు అన్నిరంగాల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు సబావత్ లచ్చానాయక్, మాజీ సర్పంచ్ అనెగౌని అంజయ్యగౌడ్, రూప్లా నాయక్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మల్లేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్ఐ పరిశోధనలు దేశానికి పట్టుగొమ్మలు

జీఎస్ఐటీఐ వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొన్న డిప్యూటీ డైరెక్టర్ జనరల్, హెడ్ డాక్టర్ మాథ్యూ జోసెఫ్

కేక్ కట్ చేస్తున్న జీఎస్ఐ మాజీ డైరెక్టర్ జనరల్ రాజు

మన్సూరాబాద్,మార్చి 4: జీఎస్ఐ పరిశోధనలు దేశానికి పట్టుగొమ్మలని, దేశంలోని బంగారం, వజ్రం, బొగ్గు మొదలైన వాటిపై శోధించేందుకు జీఎస్ఐ క్షేత్రస్థాయిలో పరిశోధనలు చేస్తుందని జీఎస్ఐ మాజీ డైరెక్టర్ జనరల్ ఎం.రాజు తెలిపారు. బండ్లగూడలోని జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సదరన్ రీజియన్ కార్యాలయంలో సోమవారం సంస్థ అదనపు డైరెక్టర్ జనరల్, హెడ్ సీహెచ్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జీఎస్ఐ 174వ వ్యవస్థాపక వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. పరిశోధనల్లో ఉద్యోగులు ఎంతో కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధికి పాటు పడుతున్నారని అన్నారు. జీఎస్ఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఆదర్ల మహేశ్, రీజినల్ సెక్రటరీ మధిర సత్యనారాయణతో పాటు 86 మంది ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జీఎస్ఐ డీడీజీలు ఎల్‌పీ సింగ్, అంశుమన్ ఆచార్య, ఎస్ఎన్ పాత్ర, డైరెక్టర్లు ఎంఎల్ దొర, అనుప్ ఎన్ కాంబ్లే, పీవీఎస్ఎస్ఆర్ శర్మ, ఎస్‌కే నాయక్, జి.రమేశ్, హర్మోహన్‌మిశ్రా, ఎస్.తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జీఎస్ఐటీఐ వ్యవస్థాపక దినోత్సవం..

మన్సూరాబాద్: నాగోల్ డివిజన్ బండ్లగూడలోని భారతీయ భూవైజ్ఞానిక సర్వే శిక్షణా సంస్థ (జీఎస్ఐటీఐ) కార్యాలయంలో సంస్థ 174వ వ్యవస్థాపక వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, హెడ్ డాక్టర్ మాథ్యూ జోసెఫ్ మాట్లాడుతూ.. ప్రస్తుత డిమాండ్లు, సవాళ్లను ఎదుర్కోవడానికి ఖనిజ పరిశోధన రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ఎంతో అవసరమని తెలిపారు. దేశ నిర్మాణానికి జీఎస్ఐ ఎంతో కృషి చేసిందని తెలిపారు. సంస్థను ముందుకు తీసుకెళ్లడంలో శాస్త్రజ్ఞుల కృషి ఎంతో ఉన్నదని అన్నారు. వేడుకల్లో హైదరాబాద్ భాష్యం పాఠశాల ఉపాధ్యాయులు జీఎస్ఐటీఐలో రాక్‌గార్డెన్, మ్యూజియంను సందర్శించారు. కార్యక్రమంలో టెక్నికల్ కోఆర్డినేషన్ డైరెక్టర్ ఎస్‌పీ భూటియా, ప్రజాసంబంధాల అధికారి మల్లేశ్ గంజి తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్లకు ఉత్తమ ప్రతిభ అవార్డులు

అవార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి

బడంగ్‌పేట, మార్చి 4: ఇంజినీరింగ్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన నాదర్‌గుల్ ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్లకు ఏఐఎంఈఆర్ఎస్ ఔట్రీచ్ అవార్డులను అందజేశారు. నగరంలోని సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో అవార్డులతోపాటు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి, డాక్టర్ బీఎల్ దీక్షితులు, మల్లారెడ్డి వర్సిటీ వీసీ వీఎస్‌కే రెడ్డి హాజరయ్యారు. ప్రిన్సిపాల్ కనకదుర్గ, డాక్టర్ వేణుగోపాలరావు, జీవిత కాల సాఫల్య అవార్డుకు ఎంపికవగా, ప్రొఫెసర్ జయశ్రీ హన్మంతరావు స్టూడెంట్ మెంటార్షిప్ డెవలప్‌మెంట్ అవార్డుకు ఎంపికయారు. ఎంవీఎస్ఆర్ కళాశాల చైర్మన్ పీవీఆర్ కశ్యప్, కృష్ణకుమార్, మూర్తి, హెచ్‌వోడీ ప్రసన్నకుమార్ తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ జగిని ఆదిత్య

ఆర్కేపురం, మార్చి 4: ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర మహిళా విభాగ్ ఆధ్వర్యంలో సోమవారం పీబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాదాపూర్‌లోని జగినిస్ ఓలివ్స్ డెంటల్ వరల్డ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వెయ్యికి పైగా మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సలహాలు, సూచనలు చేశారు. డాక్టర్ జగిని ఆదిత్య మాట్లాడుతూ.. తన కుటుంబ సభ్యుల ఆలోచనలు, ప్రోత్సాహంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ఇటీవల జగిని ఓలివ్స్ డెంటల్ వరల్డ్‌ను ప్రారంభించామని, ఒక ఏడాది పాటు ఉచిత కన్సల్టెన్సీ ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆంధ్రాబ్యాంక్ కాలనీ పార్క్‌ను అభివృద్ధి చేయాలి

పార్క్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ,హార్టికల్చర్ డిపార్టుమెంట్ అధికారులు

సైదాబాద్, మార్చి 4: ఆంధ్రాబ్యాంక్ కాలనీ పార్క్‌ను అభివృద్ధి చేయాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ అన్నారు. సోమవారం జీహెచ్ఎంసీ హార్టికల్చర్ డిపార్టుమెంట్ అధికారులతో కలిసి పార్కును పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. కాలనీవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు పార్క్ అభివృద్ధికి తగుచర్యలు తీసుకోవాలన్నారు. గ్రీనరీ, బెంచీలు, ల్యాండ్ స్కేప్ లాంటి వసతులను కల్పించాలని సూచించారు. సైదాబాద్ హరిజన బస్తీలో కొనసాగుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. జీహెచ్ ఎంసీ హార్టికల్చర్ మేనేజర్ యమున, సూపర్ వైజర్ రవి, ఉషశ్రీ, ఆంధ్రాబ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారావు, సెక్రటరీ శర్మ, కోశాధికారి రాజశేఖర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలి

బడంగ్‌పేట, మార్చి4: ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డితో సమావేశయయ్యారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. కాంగ్రెస్ నాయకులు బేర బాలకిషన్, అరవి ంద్, చప్పిడి సంతోష్‌రెడ్డి, నాగేందర్‌గౌడ్ ఉన్నారు.

బాలాపూర్ శివాలయ నూతన కమిటీ ఎన్నిక

శశిధర్‌రెడ్డిని సత్కరిస్తున్న మేయర్ చిగిరింత పారిజాతనర్సింహారెడ్డి

బడంగ్‌పేట, మార్చి4: బాలాపూర్‌లోని శివాలయం నూతన కమిటీ ఏర్పాటైంది. సోమవారం ఆలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా టేకుల శశిధర్ రెడ్డి, డైరెక్టర్లుగా మాదవిశ్రీనివాస్, కళ్లెం శ్రీధర్‌రెడ్డి, కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, పగడాల ఉమేశ్ ఎన్నికయ్యారు. చైర్మన్, డైరెక్టర్లను బడంగ్‌పేట మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, ఎర్ర మహేశ్వరిజైహింద్, బండారు మనోహర్, బాలునాయక్‌లు ఘనంగా సత్కరించారు.

సీఐకి సన్మానం

మన్సూరాబాద్, మార్చి 4: నాగోల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన పరశురాంను మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంగా సన్మానిస్తున్న నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, నాయకులు అనంతుల రాజిరెడ్డి.

విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలి

విద్యార్థుల ప్రదర్శనలు తిలకిస్తున్న విద్యాసంస్థల చైర్మన్ రాధాకృష్ణ

హయత్‌నగర్, మార్చి 4: సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు ఆసక్తిని కనబరిస్తే.. భవిష్యత్‌లో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించవచ్చని శాంతినికేతన్ విద్యా సంస్థల చైర్మన్ జి.రాధాకృష్ణ అన్నారు. సోమవారం హయత్‌నగర్‌లోని శాంతినికేతన్ బ్లూమ్స్‌లో ఘనంగా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాధాకృష్ణ విచ్చేసి విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిట్లను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకతకు, మేధాశక్తికి ప్రతిరూపంగా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ జి.ఝాన్సి, డీన్ బి.ఫణిశ్రీప్రభంజని, వైస్ ప్రిన్సిపాల్ జి.రోహిణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

నూతన కార్యవర్గ సభ్యులు

మన్సూరాబాద్, మార్చి 4: నాగోల్ డివిజన్ పరిధి బండ్లగూడ రాజీవ్ స్వగృహ సముదాయాల్లోని సహభావన డైమండ్ క్లాసిక్ ఫ్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం జరిగాయి. రిటర్నింగ్ ఆఫీసర్ కేఎల్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఎన్నికలను నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా వట్నాల విశ్వేశ్వర్‌రావు, ఉపాధ్యక్షుడిగా కొలను గణేశ్, ప్రధాన కార్యదర్శిగా భూంపల్లి ప్రవీణ్‌రెడ్డి, కోశాధికారిగా కేవీఎల్ఎన్ మూర్తి, కార్యదర్శిగా వలిశెట్టి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా వేముల శ్రీనివాసరావు, సహాయ కోశాధికారిగా వెలంపల్లి వేణుకుమార్, కార్యనిర్వాహక కార్యదర్శిగా మన్నెం అవినాష్ ఎన్నికయ్యారు. మరో 8 మంది కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడు మాట్లాడుతూ.. సమస్యలను సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేస్తానని తెలిపారు. తన గెలుపునకు సహకరించిన ప్రతిఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, మార్చి 4: డివిజన్ పరిధిలో నూతనంగా చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం హయత్‌నగర్ డివిజన్‌లోని శారదానగర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను కార్పొరేటర్, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.90 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు భవన నిర్మాణ పనులు చేపడుతున్నారని తెలిపారు. హయత్‌నగర్ అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషిచేస్తానని హామీనిచ్చారు. ఆయన వెంట ఏఈ చంద్రశేఖర్, వర్క్ ఇన్ స్పెక్టర్ సురేశ్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

బచ్‌పన్ స్కూల్‌లో ఘనంగా స్నాతకోత్సవం

వనస్థలిపురం, మార్చి 4: వనస్థలిహిల్స్ కాలనీలోని బచ్‌పన్ అకడమిక్ హైట్స్ స్కూల్‌లో చిన్నారుల స్నాతకోత్సవం ఉత్సాహంగా జరిగింది. ప్రీ ప్రైమరీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు స్నాతకోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి సంస్థ రీజినల్ డైరెక్టర్లు కె.శ్రీకాంత్‌రెడ్డి, కె.రూపారెడ్డి, ప్రిన్సిపాల్ కల్పవల్లి జ్యోతి ప్రజ్వల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి మనిషి జీవితంలో బాల్యం ఎంతో విలువైనదన్నారు. చిన్నారుల బాల్యాన్ని పరిరక్షిస్తూ వారిని విద్య వైపు తీసుకువెళ్లేందుకు తమ సంస్థలు కృషి చేస్తున్నాయన్నారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

బచ్‌పన్ స్కూల్ స్నాతకోత్సంలో చిన్నారుల నృత్య ప్రదర్శన

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రాధాన్యతనివ్వాలి

వైశ్య వికాస వేదిక చర్చాగోష్ఠిలో మాట్లాడుతున్న కాచం సత్యనారాయణ గుప్త

చంపాపేట, మార్చి4: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు వైశ్యులకు కనీసం రెండు టికెట్లు కేటాయించాలని వైశ్య వికాస వేదిక ఫౌండర్(చైర్మన్) కాచం సత్యనారాయణ గుప్త అన్నారు. సోమవారం వేదిక ఆధ్వర్యంలో చంపాపేట డివిజన్ లక్ష్మి కన్వెన్షన్ హాల్లో 'పార్లమెంట్ ఎన్నికల్లో వైశ్యుల పాత్ర' అనే అంశంపై చర్చాగోష్ఠి నిర్వహించారు. కాచం మాట్లాడుతూ.. 20 ఏండ్ల నుంచి పార్లమెంట్‌లో వైశ్యులకు ప్రాధాన్యత లేక పోవడం బాధాకరమన్నారు. రాజకీయంగా వైశ్యుల మనగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నుంచి ఉద్యమకారుడికి మల్కాజ్‌గిరి పార్లమెంట్ టికెట్ కేటాయిస్తే వైశ్యులందరూ కలిసికట్టుగా గెలిపించుకునేందుకు కృషి చేస్తామని తీర్మానించారు. 2014, 18, 23 ఎన్నికల్లో వైశ్యులకు కాంగ్రెస్ ఒక ఎమ్మెల్యే, ఎంపీ టికెట్‌గాని కేటాయించలేదని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ సైతం 2సీట్లు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సభ్యులు నంగునూరు రమేశ్, రామ్‌నరేశ్, కాచం సాయి, కాచం సుష్మ, కోడుమూరి దయాకర్, బిల్దే శ్రీధర్, శేఖర్, ప్రభుగుప్త, ఉప్పల శ్రవణ్, ఊర రమేశ్, రావికంటి శ్రీనివాస్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికుడికి సేవారత్న అవార్డు

ఉప్పల్, మార్చి 4 : బహుజన సాహిత్య అకాడమీ 7వ రాష్ట్రస్థాయి సమావేశం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. నాచారం వీఎస్‌టీకాలనీకి చెందిన మాజీ సైనికుడు సంతోష్‌రెడ్డికి జాతీయ సేవారత్న-2024 అవార్డును అందజేశారు.

సమన్వయంతో పనిచేస్తేనే సమస్యలకు చెక్

గణేశ్‌నగర్ ఫేజ్-1లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, మార్చి 4: హెచ్ఎండబ్ల్యూఎస్, ఎస్‌బీ, ఆర్‌అండ్‌బీ శాఖల మధ్య సమన్వయ లోపంతో కాలనీల్లో యూజీడీ సమస్యలు తలెత్తుతున్నాయని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. డివిజన్ పరిధి గణేశ్‌నగర్‌కాలనీ ఫేజ్-1లో సోమవారం ఉదయం మార్నింగ్ వాక్ చేపట్టిన ఆయన.. అక్కడి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. పనామా చౌరస్తాలో రామరాజ్ కాటన్ షాపింగ్ మాల్ వద్ద రోడ్డు విస్తరణ పనుల కోసం సీవరేజ్ మ్యాన్‌హోల్స్‌ను మూసి వేయడం జరిగిందని తెలిపారు. దీంతో గణేశ్‌నగర్‌కాలనీలో మురుగు సమస్య ఉత్పన్నమైందని అన్నారు. అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తేనే యూజీడీ సమస్యలు తలెత్తవని తెలిపారు. మూసివేసిన మ్యాన్‌హోళ్లను పునరుద్ధరించడంతో పాటు స్టార్మ్ వాటర్ డ్రైన్ పైపులైన్లను వేయాలని కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు సత్యనారాయణ, సతీశ్, సుధాకర్, శీను, రఘుపతిరావు, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వద్దు

మలక్‌పేట, మార్చి 4: పారిశుధ్య నిర్వాహణలో అలసత్వం వహిస్తే సహించేదిలేదని మూసారాంబాగ్ కార్పొరేటర్ బి.భాగ్యలక్ష్మి సిబ్బందిని హెచ్చరించారు. సోమవారం డివిజన్ పార్టీ కార్యాలయంలో పారిశుధ్య అధికారులు, సిబ్బందితో సమావేశమైన ఆమె, డివిజన్‌లో పారిశుధ్య నిర్వాహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లో పారిశుధ్య నిర్వాహణకు అధిక ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. పారిశుధ్య నిర్వాహణపై డివిజన్ నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, వెంటవెంటనే చెత్తను తరలించాలని ఆమె తెలిపారు. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతోనే సమస్యలు తలెత్తుతున్నాయని, ముమ్ముందు ఇలాంటి పరిస్థితులు ఎదురవకుండా జాగ్రత్త పడాలని సూచించారు. పారిశుధ్య నిర్వాహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. సమస్యలులేని డివిజన్‌గా తీర్చిదిద్దనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో రాంకీ సర్కిల్-6 ఇన్‌చార్జి దినేశ్, ఎస్ఎఫ్ఏ జవాన్ రమేశ్, సూపర్‌వైజర్లు నర్సింగ్, సుభాష్, శ్రీను, ముజీబ్, శ్రీనివాస్, శ్రీను నాయక్, గణేశ్ పాల్గొన్నారు.



అధికారులు, సిబ్బందితో సమావేశమైన మూసారాంబాగ్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

అధ్వాన్నంగా కందుకూరు-దెబ్బడగూడ రోడ్డు

- గుంతల రోడ్డుతో ప్రజల అవస్థలు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

గుంతల మయంగా మారిన దెబ్బడగూడ రోడ్డు

కందుకూరు, మార్చి 4: గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వాన్నంగా తయ్యారయ్యాయి. పూర్తిగా గుంతలమయం కావడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. కందుకూరు నుంచి దెబ్బడగూడ గ్రామానికి వెళ్లే రోడ్డు 2కిలోమీటర్ల మేర గుంతలు కావడంతో ప్రజలు పడరాని ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవతున్నారు. ఈ రోడ్డు వెంబడి వెళ్లాలంటేనే వాహనదారులు భయపడుతున్నారు. ప్రయాణికులు రోడ్డుపై గుంతలు తెలియక ప్రమాదాలకు గురవుతున్నారు. అధ్వాన్నంగా ఉన్న రోడ్డును ప్రజాప్రతినిధులు కానీ, అధికారులు కానీ పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గుంతలుగా ఏర్పడిన రోడ్డు గురించి పట్టించుకోకపోవంతో మరింత అధ్వానంగా మారుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిధులు మం జూరు చేసి అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నిధులు మంజూరు చేయాలి

రెండు కిలో మీటర్లు ఉన్న రోడ్డు గుంతల మయంగా మారింది. నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లా. అయినా ప్రయోజనం లేదు. వాహనదారులతో పాటు ప్రజలు ఈ రోడ్డు వెంబడి వెళ్లడానికి భయపడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుతుందోనని జంకుతున్నారు. ప్రభుత్వం రోడ్డు మరమ్మతుకు నిధులు మంజూరు చేయాలి.

-ఎల్మటి లక్ష్మి, ఎంపీటీసీ దెబ్బడగూడ